


# కరపత్రం

SINCE 2014

గురువారం ఏప్రిల్ 10 2025 | సంపుటి :0 | సంచిక :178 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4

## చైనాలో భారత వ్యతిరేక వ్యాఖ్యలు.. యూనస్‌కు షాకిచ్చిన కేంద్రం

భారత వ్యతిరేక వ్యాఖ్యలు చేసిన మహమ్మద్ యూనస్ ప్రభుత్వానికి భారత ప్రభుత్వం షాక్



2లో

## తెలంగాణకే రొనాల్డ్‌రాస్.. మళ్లీ క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్ అధికారి శివశంకర్

సీనియర్ ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు క్యాట్‌లో ఊరట లభించింది. ఆయన్ను తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.



హైదరాబాద్: సీనియర్ ఐఏఎస్ అధికారి రొనాల్డ్ రాస్‌కు క్యాట్‌లో ఊరట లభించింది. ఆయన తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. రొనాల్డ్‌రాస్‌ను తెలంగాణలోనే కొనసాగించాలని డీవోపీటీ ని క్యాట్ ఆదేశించింది. విభజన వేళ రొనాల్డ్‌రాస్‌ను డీవోపీటీ ఏపీకి కేటాయించింది. క్యాట్‌ను ఆశ్రయించి దాదాపు పదేళ్లపాటు తెలంగాణలోనే విధులు నిర్వహించారు.

2లో

# అమరావతి-హైదరాబాద్

# గ్రీన్‌ఫీల్డ్ హైవేకి కేంద్రం పచ్చజెండా

ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది.

- కేంద్రం ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై దృష్టి సారించింది.
- ఫిబ్రవరి 3న కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నేతృత్వంలో 15 శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జరిగింది.
- ఈ సమావేశంలో ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ప్రతిపాదనలు, చట్ట ప్రకారం పెండింగ్ అంశాలపై చర్చించారు.
- అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకు కేంద్రం పచ్చజెండా ఊపిందిబీ డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని సూచన.



దిల్లీ: ఏపీ పునర్విభజన చట్టంలోని అపరిష్కృత అంశాలపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ఏపీ, తెలంగాణకు సంబంధించిన పలు అంశాలపై ఆయా శాఖలకు కేంద్రహోంశాఖ ఆదేశాలు జారీ చేసింది. ఫిబ్రవరి 3న కేంద్రహోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ 15 శాఖల అధికారులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. కేంద్ర రోడ్లు-ఉపరితల రవాణా, ఉక్కు, బొగ్గు గనులు, వ్యవసాయ, పెట్రోలియం, రైల్వే తదితర శాఖల ఉన్నతాధికారులతో సమీక్షించారు. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ప్రతిపాదనలతో పాటు విభజన చట్టం ప్రకారం ఉన్న పెండింగ్ అంశాలపై చర్చించారు. ఆ సమావేశానికి సంబంధించిన మినిట్స్‌ను ఇటీవల ఏపీ, తెలంగాణ సీఎస్‌లకు కేంద్రహోంశాఖ పంపించింది.

ఈ సమీక్ష సమావేశంలో అమరావతి-హైదరాబాద్ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవేకి కేంద్రం పచ్చజెండా ఊపింది. డీపీఆర్ రూపకల్పనకు చర్యలు ప్రారంభించాలని కేంద్ర రోడ్లు, ఉపరితల రవాణాశాఖను హోంశాఖ ఆదేశించింది. తెలంగాణలో రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి అనుమతుల ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో మరో రిఫైనరీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిన నేపథ్యంలో ఆ మేరకు పెట్రోలియం శాఖకు హోంశాఖ సూచనలు చేసింది.

విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ పనులు ముమ్మరంగా కొనసాగించాలని.. రెండేళ్లలో అక్కడి నుంచి కార్యకలాపాలు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని రైల్వేశాఖను ఆదేశించింది. విశాఖ, అమరావతి, కర్నూలు, హైదరాబాద్ కారిడార్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు వచ్చాయని.. దానిపై సానుకూల నిర్ణయం తీసుకోవాలని సూచించింది. గతంలో ఏపీలోని వెనుకబడిన ప్రాంతాలకు ఇవ్వాల్సిన నిధులు పెండింగ్‌లో ఉన్నందున విడుదలకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించింది. తెలంగాణకు ఆ నిధుల విషయంపై నీతిఆయోగ్‌తో చర్చించాలని అధికారులకు హోంశాఖ సూచించింది.

# రేవంత్ పంపిన బిల్లుపై కేంద్రం చర్యలు తీసుకోవట్లేదు: రాహుల్ గాంధీ

దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు.

అహ్మదాబాద్: దేశ సమస్యలు తీర్చాలంటే.. దేశాన్ని ఎక్స్‌రే తీయాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. దళితులు, ఆదివాసీల సమస్యలపై దృష్టిపెట్టాలన్నారు. దళితులు, ఆదివాసీలకు న్యాయం జరుగుతోందా అనే ప్రశ్న తలెత్తుతోందన్నారు. వారి సమస్యలను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా లేదని రాహుల్ విమర్శించారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడారు.

"చనిపోయాక నా గురించి ప్రజలు ఏం ఆలోచిస్తారనేది అనవసరం. నేను అనుకున్న పనులు పూర్తి చేశాక ప్రజలు మరిచిపోయినా నాకు అభ్యంతరం లేదు. బీసీల రిజర్వేషన్లు పెంచుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి బిల్లు కేంద్రానికి పంపారు. రేవంత్‌రెడ్డి పంపిన బిల్లుపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. తెలంగాణలో కులగణనను విజయవంతంగా నిర్వహించారు. కులగణన ఆధారంగా రిజర్వేషన్లు పంచేందుకు ప్రయత్నం చేస్తున్నాం. కులగణన వల్ల దేశంలో బీసీల సంఖ్య ఎంతో తెలుస్తుంది. కులగణన విషయంలో తెలంగాణ దేశానికి మార్గం చూపింది. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితి అంశాన్ని తొలగిస్తాం. తెలంగాణలో 90 శాతం బీసీ, ఎస్సీ, ఎస్టీలే ఉన్నారు. తెలంగాణ సంపదలో మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీలకు తగిన భాగస్వామ్యం లేదు.



2లో

## తెలంగాణను కేసీఆర్ నిలబెట్టారు.. రేవంత్‌రెడ్డి పడగొట్టారు: హరీశ్‌రావు

తెలంగాణను కేసీఆర్ నిలబెట్టారు.. రేవంత్‌రెడ్డి పడగొట్టారని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు.

2లో



## 'మ్యాగ్జిమం టాక్సేషన్.. మినిమం రిలీఫ్'గా తయారైన కేంద్ర విధానం: కేటీఆర్

పెట్రో, గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెంపుతో పౌరుల జీవితాలు అతలాకుతలం అవుతాయన్నారు..

2లో



కరపత్రం
తెలుగు దిన పత్రిక
గురువారం ఏప్రిల్ 10 2025

# సంపాదకీయ

## డీలిమిటేషన్‌తో దక్షిణ భారతానికి అన్యాయం

డీలిమిటేషన్ ప్రక్రియ గురించి దేశవ్యాప్త చర్చ ప్రారంభమైంది. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ నిర్వహించిన సమావేశానికి కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌తో సహా అనేక రాష్ట్రాల ముఖ్యమంత్రులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు హాజరై 2026లో జనాభా ప్రాతిపదికపై డీలిమిటేషన్ చేపడితే దక్షిణాది రాష్ట్రాలకు తీరని అన్యాయం జరుగుతుందని, దీనిని వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. జనాభా ప్రాతిపదికపై డీలిమిటేషన్ జరిగితే సమాఖ్య స్ఫూర్తి, సమ న్యాయం దెబ్బ తింటాయని, దక్షిణాది రాష్ట్రాలతో పాటు పంజాబ్, మహారాష్ట్ర, బెంగాల్ వంటి రాష్ట్రాలు కూడా రాజకీయంగా నష్టపోతాయని రాజ్యాంగ, రాజకీయ నిపుణులు పేర్కొంటున్నారు.

**భారత్‌లో డీలిమిటేషన్ ప్రక్రియ**

అమెరికాలో ఎగువసభ సెనెట్ సభ్యుల సంఖ్య 100, ప్రతినిధుల సభ సభ్యుల సంఖ్య 435గా ఉండి, జనాభా పెరిగినప్పటికీ ఇదే సభ్యుల సంఖ్య గత 100 సంవత్సరాలుగా కొనసాగుతున్నది. భారత రాజ్యాంగం ప్రకారం రాజ్యసభ సభ్యుల సంఖ్య 250. రాజ్యాంగం అమలులోకి వచ్చిన గత 75 ఏళ్లుగా రాజ్యసభలో ఇదే సంఖ్య కొనసాగుతున్నది. కాని లోక్‌సభలో డీలిమిటేషన్ ప్రతి పదేళ్లకు జనాభా లెక్కల తరువాత జరగాలని 81వ నిబంధన చెప్పింది. డీలిమిటేషన్ అంటే నియోజకవర్గాల సంఖ్యను పునర్విభజన ద్వారా పెంచడం. ఇప్పటికి నాలుగుసార్లు డీలిమిటేషన్ కమిషన్‌ను వేశారు. తొలి డీలిమిటేషన్ కమిషన్ 1952లో లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్యను 494 సీట్లకు, రెండవ డీలిమిటేషన్ కమిషన్ 1962లో లోక్‌సభ సీట్లను 522కు, మూడవ డీలిమిటేషన్ కమిషన్ 1972లో లోక్‌సభ సీట్లను 543కు పెంచింది. కానీ, వివిధ రాష్ట్రాల్లో జనాభా పెరుగుదలకు సంబంధించి ఏర్పడిన తారతమ్యాల వలన ఇందిరా గాంధీ ప్రభుత్వం 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా 25 ఏళ్ల పాటు 543 స్థానాలే లోక్‌సభలో కొనసాగుతాయని చెప్పింది.

నాల్గవ డీలిమిటేషన్ కమిషన్‌ను 2001లో జస్టిస్ కులదీప్‌సింగ్ అధ్యక్షతన నియమించారు. అప్పటి ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి దక్షిణాది ముఖ్యమంత్రుల కోరిక మేరకు లోక్‌సభ నియోజకవర్గాల సంఖ్య పెంచకుండా 84వ రాజ్యాంగ సవరణ ద్వారా 2026 వరకూ లోక్‌సభలో 543 స్థానాలతో కొనసాగుతాయని తేల్చిచెప్పారు. కులదీప్‌సింగ్ కమిషన్ నియోజకవర్గాల సంఖ్య పెంచకుండా, నియోజకవర్గాల భౌగోళిక సరిహద్దులు మార్చటం, రిజర్వేషన్లు మార్చడానికి పరిమితమైంది. దేశంలో షెడ్యూల్ కులాల రిజర్వేషన్లు లోక్‌సభలో 84 స్థానాలకు, షెడ్యూల్ తెగల రిజర్వేషన్లు 47 స్థానాలకు పెంచింది. నియోజకవర్గాల పెంపుదల జోలికి పోలేదు.

**ఉత్తర-దక్షిణ రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల రేటు**

గత ఐదు దశాబ్దాల్లో ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా పెరుగుదల రేటు చాలా ఎక్కువగా ఉంది. ముఖ్యంగా 'బీమారు' రాష్ట్రాలుగా పేర్కొనబడే బీహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాల్లో పేదరికం, నిరక్షరాస్యత, కుటుంబ నియంత్రణ విధానాలు సక్రమంగా అనుసరించకపోవడం మొదలైన కారణాల వల్ల జనాభా పెరుగుదల రేటు ఎక్కువగా ఉన్నది. అదే సమయంలో దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మొదలైన రాష్ట్రాల్లో పేదరికం తగ్గడం, విద్య, అక్షరాస్యత పెరగడం, కుటుంబ నియంత్రణ విధానాలు పాటించడం మొదలైన కారణాల వల్ల జనాభా పెరుగుదల రేటు గణనీయంగా తగ్గింది. మొత్తం జననాల రేటు 2011 జనాభా లెక్కల ప్రకారం బీహార్‌లో 3.4, ఉత్తరప్రదేశ్‌లో 2.7, రాజస్థాన్‌లో 2.4, మధ్యప్రదేశ్‌లో 2.3 ఉండగా, కేరళలో 1.6, తమిళనాడులో 1.7, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 1.8, పశ్చిమ బెంగాల్‌లో 1.8 ఉన్నది. దక్షిణాది రాష్ట్రాలు, బీమారు రాష్ట్రాల్లో గత నాలుగు దశాబ్దాలలో జనాభా పెరుగుదల రేటును పట్టిక ద్వారా గమనించవచ్చు.పట్టికను పరిశీలిస్తే నాలుగు దశాబ్దాల కాలంలో జనాభా పెరుగుదల రేటులో దక్షిణాది రాష్ట్రాలకు, బీమారు రాష్ట్రాలకు ఎంత తేడా ఉన్నదో స్పష్టంగా అర్థమవుతున్నది. ఈ నేపథ్యంలో 2026లో డీలిమిటేషన్ ప్రక్రియ జనాభా ఆధారంగా చేపడితే రాజకీయంగా దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుంది.

**సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం**

సమాఖ్య స్ఫూర్తితో పని చేయవలసిన చోట, కొన్ని రాష్ట్రాలకు రాజకీయ ఆధిపత్యం లభించే విధంగా కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ చేపడితే దేశ సమగ్రత, దేశ సమైక్యతకు భంగం వాటిల్లవచ్చు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం ఒకే పన్ను, ఒకే ఎన్నిక, ఒకే భాష మొదలైన విధానాల కోసం దేశ సమైక్యతకు, దేశ సమాఖ్య విధానానికి భంగం వాటిల్లే అనేక చర్యలు చేపట్టింది. 2026లో జనాభా ఆధారంగా నియోజకవర్గాల పెంపుదల చేపడితే మొత్తం నియోజకవర్గాల సంఖ్య 543 నుంచి 848 వరకూ పెరగవచ్చని రాజ్యాంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. అలా పెరిగినప్పుడు ఉత్తర ప్రదేశ్‌లో లోక్‌సభ స్థానాల సంఖ్య 80 నుంచి 128కి, బీహార్‌లో 40 నుంచి 70కి, రాజస్థాన్‌లో 25 నుంచి 44కి, మధ్యప్రదేశ్‌లో 29 నుంచి 47కి పెరిగే అవకాశం ఉన్నది. అదే సమయంలో దక్షిణాదిన కేరళలో 20 లోక్‌సభ స్థానాల నుంచి 19కి తగ్గుతాయి. మొత్తం దక్షిణాది రాష్ట్రాలలో సీట్ల సంఖ్య 129 నుంచి 144కు మాత్రమే పెరిగే అవకాశం ఉన్నది. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం 25 లోక్‌సభ స్థానాలు ఉండగా, మరో మూడు పెరిగి%ా% కేవలం 28 స్థానాలు మాత్రమే అవుతాయి. మొత్తం భారతదేశ స్థూల జాతీయోత్పత్తిలో దక్షిణాది రాష్ట్రాల వాటా 36 శాతం ఉండగా, లోక్‌సభ సీట్లలో 23 శాతం మాత్రమే ఉండటం సరైన ప్రాతినిధ్యం కాదు. దీనిని సరిదిద్దాల్సిన అవసరముంది.

**ఒక వ్యక్తి - ఒక ఓటు - ఒకే విలువకు విరుద్ధం**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక వ్యక్తి - ఒకే ఓటు - ఒకే విలువ ఉండాలని రాజ్యాంగ పరిషత్‌లో వ్యాఖ్యానించారు. భారత రాజ్యాంగం ప్రకారం సార్వత్రిక నియోజకవర్గ ఓటుహక్కు ఈ సూత్రంపై ఆధారపడి ఓటు హక్కు కల్పించింది.

## తెలంగాణకే రొనాల్డ్‌రాస్.. మళ్లీ క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్ అధికారి శివశంకర్

మొదటిపేజీ తరువాయి

గత ఏడాది డీవోపీటీ... తిరిగి కొంతమంది ఐఏఎస్‌లను ఏపీకి కేటాయించింది. డీవోపీటీ ఆదేశాల మేరకు రొనాల్డ్ రాస్ గతేడాది ఏపీలో రిపోర్టు చేశారు. ఏపీలో రిపోర్టు చేశాక మరోసారి క్యాట్‌ను ఆశ్రయించారు. తనను తెలంగాణలోనే కొనసాగించాలని కోరారు. రొనాల్డ్‌రాస్ పిటిషన్‌పై విచారించిన క్యాట్.. ఆయనకు అనుకూలంగా ఆదేశాలు ఇచ్చింది.మరోవైపు ఐఏఎస్ అధికారి శివశంకర్ క్యాట్‌లో కంటెంప్ట్ పిటిషన్ దాఖలు చేశారు. క్యాట్ ఆదేశాలను డీవోపీటీ అమలు చేయడం లేదని పిటిషన్ వేశారు. శివశంకర్‌ను ఏపీకి కేటాయించాల్సిందిగా డీవోపీటీని ఫిబ్రవరి 28న క్యాట్ ఆదేశించింది. నాలుగు వారాల్లో ఉత్తర్వులు జారీ చేయాలంది. డీవోపీటీ ఉత్తర్వులు ఇవ్వకపోవడంతో శివశంకర్ మరోసారి క్యాట్‌ను ఆశ్రయించారు. అయితే, ఉత్తర్వులు అమలు చేయడానికి డీవోపీటీ గడువు కోరింది. నాలుగు వారాల్లోగా ఉత్తర్వులు జారీ చేయాలని డీవోపీటీని మరోసారి క్యాట్ ఆదేశించింది.

## నా జుట్టు విష్ణు చేతుల్లోకి ఇవ్వాలనే ఈ కుట్రలు: మంచు మనోజ్ కీలక వ్యాఖ్యలు



కుటుంబ వివాదంతో నటుడు మోహన్‌బాబు కుటుంబం తాజాగా మరోసారి వార్తల్లో నిలిచింది. తన కారు పోయిందని పేర్కొంటూ మనోజ్ మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఇదంతా తన సోదరుడు విష్ణు చేయిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం జల్‌పల్లి నివాసం వద్దకు చేరుకున్న మనోజ్.. గేటు బయట బైఠాయించి నిరసన తెలియజేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తమది ఆస్తి గొడవ కాదన్నారు. తన జుట్టు విష్ణు చేతుల్లోకి ఇచ్చేందుకు ఇలా చేస్తున్నారని ఆరోపించారు.

"నాకు ఈ ఆస్తి వద్దని నాన్నకు ఎప్పుడో చెప్పాను. ఇది ఆస్తి గొడవ కాదు. విద్యార్థుల భవిష్యత్తు కోసమే ఇదంతా. అక్కడే మొదలైంది ఈ గొడవ. డిసెంబర్ నుంచి గొడవలు జరుగుతున్నా పోలీసులు ఇప్పటివరకూ ఒక్క ఛార్జ్ షీట్ ఫైల్ చేయలేదు. కత్తులు, గన్‌లతో రౌడీలు మమ్మల్ని కొట్టడానికి వచ్చారు. దానికి సంబంధించిన సాక్ష్యాధారాలను పోలీసులకు ఇచ్చాను. ఇంట్లో నా పెంపుడు జంతువులు, ఇతర వస్తువులు ఉన్నాయి. వాటికోసమే వచ్చా" అని మనోజ్ చెప్పారు.

మోహన్‌బాబు ఇంటివద్ద మనోజ్ బైఠాయింపు.. భారీగా మోహరించిన పోలీసులు

"పాప పుట్టినరోజు కోసం మేం జయపుర వెళ్లిన తర్వాత విష్ణు ప్లాన్ చేసి ఇదంతా చేశారు. తెల్లవారుజామున విష్ణు అనుచరులు ఇంటికి వచ్చి కార్లను తీసుకెళ్లారు. నా సెక్యూరిటీపై దాడి చేశారు. కమిషనర్ ఇచ్చిన బైండోవర్‌ను వాళ్లు ఎన్నోసార్లు దాటారు. నేను తప్పు చేశానని, ఆస్తి అడిగానని ఒక్క సాక్ష్యాధారం బయటపెట్టమనండి. అప్పుడు వాళ్లందరి కాళ్లపై పడి క్షమాపణ కోరతా. చోరీ గురించి పోలీసులకు చెబుతున్నా యాక్షన్ తీసుకోవడం లేదు. నా సెక్యూరిటీ ఫిర్యాదు చేస్తున్నా పట్టించుకోవట్లేదు. ఇప్పుడు నా ఇంట్లోకి వెళ్లడానికి ఆర్డర్ కావాలని పోలీసులు అడుగుతున్నారు. మోహన్‌బాబు చెబితేనే లోపలికి పంపిస్తానని అంటున్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నా విన్నపం ఒక్కటే. కోర్టు నోటీసులతో వచ్చినా లోపలకు పంపించడం లేదు. నా సమస్యను పరిష్కరించండి" అని మనోజ్ విజ్ఞప్తి చేశారు.

"నా కుటుంబం నుంచి ఇప్పటివరకూ ఒక్క రూపాయి తీసుకోలేదు. బయట ప్రొడెక్షన్‌లో హిట్ కొడితే తీసుకొచ్చి సొంత నిర్మాణ సంస్థలో సినిమా చేయాల్సిందేనని అనేవారు. విష్ణు కెరీర్ నిలబెట్టడం కోసం లేడీ గెటప్ కూడా వేశా. వాళ్ల కోసం ఎంతో గొడ్డు చాకిరీ చేశా. అయినా ఎందుకింతలా దిగజారుతున్నారో అర్థం కావడం లేదు. 'కన్నప్ప'కు పోటీగా 'భైరవం' విడుదల చేద్దాం అనుకున్నాం. టెన్షన్ పడిపోయి కన్నప్ప వాయిదా వేసుకున్నాడు. ఆ కోపాన్ని ఎలా తీర్చుకోవాలో తెలియక ఇదంతా చేస్తున్నాడు. ఇప్పుడు నా తల్లిదండ్రులకు ఈ తలనొప్పులు అవసరమా? విష్ణు ప్రశాంతంగా కూర్చొని మాట్లాడవచ్చు కదా" అని మనోజ్ వ్యాఖ్యానించారు.

## 26/11 దాడుల రెక్కీ సమయంలో.. 231 సార్లు మాట్లాడుకున్న రాణా, హెడ్లీ!

ముంబయి పేలుళ్ల కేసు కుట్రదారుడు తహవూర్ రాణా ను అమెరికా భారత్‌కు అప్పగించింది. ప్రస్తుతం అతడిని ప్రత్యేక విమానంలో భారత్‌కు తరలిస్తున్నట్లు సమాచారం. అయితే.. ఈ కేసుకు సంబంధించి ఎన్ఐఏ రాబట్టిన కీలక విషయాలను ఓ జాతీయ మీడియా వెల్లడించింది.



2008 ముంబయి ఉగ్రదాడికి ముందు రాణాతో పాకిస్థాన్-అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ హెడ్లీ టచ్‌లో ఉండేవాడని ఎన్ఐఏ తెలిపినట్లు ఆ మీడియా కథనం వెల్లడించింది. 26/11 దాడికి ముందు ఎనిమిది సార్లు హెడ్లీ భారత్‌కు వచ్చాడని .. ఆ సమయంలో 231 సార్లు రాణాతో సంప్రదింపులు జరిపాడని తెలిపింది. దాడులకు ముందు 2006, సెప్టెంబర్ 14న హెడ్లీ తొలిసారి భారత్‌కు వచ్చి రెక్కీ నిర్వహించాడని.. అప్పుడు 32 సార్లు రాణాతో మాట్లాడినట్లు పేర్కొంది. హెడ్లీ భారత్‌కు వచ్చినప్పుడల్లా.. ఒకసారి 23 సార్లు, మరోసారి 40 సార్లు, ఇంకోసారి 66 సార్లు.. ఇలా చాలాసార్లు మాట్లాడినట్లు తెలిపింది. దాడులకు సంబంధించిన ప్రాంతాల ఎంపికలో హెడ్లీకి రాణా ఎలా సహకరించాడో ఎన్ఐఏ పత్రాలు స్పష్టంగా వెల్లడిస్తున్నాయని పేర్కొంది.

భారత్‌కు తహవూర్ రాణా అప్పగింత.. ప్రత్యేక విమానంలో తరలింపు..!

ఇదిలాఉండగా.. ముంబయి దాడుల మాస్టర్‌మైండ్‌గా భావిస్తున్న డేవిడ్ కోల్మన్ హెడ్లీతో రాణాకు అంతకుముందే పరిచయముంది. దాదాపు 15 ఏళ్ల క్రితం ట్రావెల్ ఏజెన్సీ నిర్వహిస్తున్న సమయంలో అతడికి హెడ్లీ పరిచయమయ్యాడు. ముంబయిలో ఉగ్రవాదుల దాడులకు అవసరమైన బ్లూప్రింట్ తయారీలో రాణా హస్తం ఉంది.

ప్రస్తుతం రాణాకు అమెరికాలో చట్టపరమైన అవకాశాలన్నీ ముగిసిపోయాయి. దీంతో అతడిని భారత్‌కు అప్పగించారు. ప్రస్తుతం అతడిని తీసుకుని భారతీయ అధికారుల బృందం ప్రత్యేక విమానంలో ఇండియాకు తిరుగుపయనమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ రాత్రికి లేదా రేపు తెల్లవారుజామున ఆ విమానం భారత్‌కు చేరుకోనున్నట్లు సమాచారం.

## రేవంత్ పంపిన బిల్లుపై కేంద్రం చర్యలు తీసుకోవట్లేదు: రాహుల్ గాంధీ

మొదటిపేజీ తరువాయి

వారి జనాభాకు అనుగుణంగా సంపదలోనూ తగిన వాటా అవసరం" అని రాహుల్ గాంధీ అన్నారు.

"ప్రభుత్వరంగ సంస్థలను ప్రధాని మోదీ ఒక్కొక్కటిగా విక్రయిస్తున్నారు. ఇద్దరు వ్యాపారవేత్తలకే వాటిని అప్పగిస్తున్నారు. ఎయిర్‌పోర్టులు, గనులు, సిమెంట్, స్టీల్ సహా కీలక పరిశ్రమలన్నీ ఓ పారిశ్రామికవేత్తకే కట్టబెడుతున్నారు. మహారాష్ట్ర ఎన్నికల్లో భాజపా అక్రమాల ద్వారా గెలిచింది. ఆర్ఎస్ఎస్, భాజపా రోజూ రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూనే ఉన్నాయి. దేశంలో కులగణన చేపట్టాలని ప్రధాని మోదీని కోరాం. దీనికి ప్రధాని సహా ఆర్ఎస్ఎస్ తిరస్కరించింది. లౌకిక భావనకు ఆర్ఎస్ఎస్ వ్యతిరేకం. దళితుడైన రాజస్థాన్ పీసీసీ నేతను ఆలయానికి వెళ్లకుండా అడ్డుకున్నారు. వక్ఫ్ సవరణ చట్టం మత స్వేచ్ఛపై దాడి" అని రాహుల్ వ్యాఖ్యానించారు.

రాహుల్ హామీ.. తెలంగాణలో అమలు చేశాం: రేవంత్ రెడ్డి

కేంద్రంలోని భాజపా ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో భాజపాను ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలన్నారు. "ప్రధాని మోదీ చేస్తున్న విభజన రాజకీయాలకు వ్యతరేకంగా ప్రజలను ఏకం చేసేందుకు సబర్మతీ ఒడ్డున సమావేశమయ్యాం. గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో మనం ప్రయత్నిస్తున్నాం. రాహుల్ గాంధీ నాలుగు వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. అందులో భాగంగా తెలంగాణకు వచ్చినప్పుడు కులగణన, రైతు రుణమాఫీ, నిరుద్యోగ నిర్మూలన, మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నట్లు రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ఆయన ఇచ్చిన మాట ప్రకారం అవన్నీ తెలంగాణలో అమలు చేసి చూపించాం" అని రేవంత్ రెడ్డి వివరించారు.

## తెలంగాణను కేసీఆర్ నిలబెట్టారు.. రేవంత్‌రెడ్డి పడగొట్టారు: హరీశ్‌రావు

మొదటిపేజీ తరువాయి

సంగారెడ్డి: తెలంగాణను కేసీఆర్ నిలబెట్టారు.. రేవంత్‌రెడ్డి పడగొట్టారని భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. సంగారెడ్డిలోని గణేశ్ గడ్డ సిద్ధి వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. బీసీ సభకు రాహుల్ గాంధీ దిల్లీలో ఉండి కూడా వెళ్లలేదని అన్నారు. విద్యార్థులపై పెట్టిన కేసులు డిప్యూటీ సీఎం ఉపసంహరించుకున్నారని చెప్పారు. అంటే రేవంత్‌రెడ్డి తప్పుడు కేసులు పెట్టారని భట్టి విక్రమార్క చెప్పినట్టే కదా అని ప్రశ్నించారు.

"అక్రమ కేసులు పెట్టినందుకు రేవంత్‌రెడ్డి విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి. తెలంగాణ అంతా కేసీఆర్ వైపు చూస్తోంది. ఏడాది పాలనలో ప్రజలకు అన్నీ అర్థం అయ్యాయి. 50 శాతం రుణమాఫీ కూడా కాలేదు. రైతుబంధు, రూ.4 వేల పింఛన్, మహాలక్ష్మి పింఛన్ రాలేదు. జీఎస్టీ ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. హైడ్రా పేరుతో రేవంత్‌రెడ్డి పేదల ఇళ్లను కూలగొట్టారు. కష్టపడిన ప్రతీ కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుంది" అని హరీశ్‌రావు తెలిపారు.

## 'మ్యాగ్జిమం టాక్సేషన్.. మినిమం రిలీఫ్'గా తయారైన కేంద్ర విధానం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: పెట్రో, గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెంపుతో పౌరుల జీవితాలు అతలాకుతలం అవుతాయన్నారు. భూటాన్, శ్రీలంక, పాకిస్థాన్ కంటే భారత్‌లోనే పెట్రోల్ ధరలు ఎక్కువగా ఉన్నాయన్నారు. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పూరీకి కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. "అంతర్జాతీయంగా క్రూడ్ ఆయిల్ ధరలు తగ్గినా పెట్రో ధరలు కేంద్రం తగ్గించదు. కేంద్రం విధిస్తోన్న పెట్రో సెస్ కారణంగా రాష్ట్రాలకు తీవ్ర ఆర్థిక అన్యాయం జరుగుతోంది. మినిమం గవర్నమెంట్.. మ్యాగ్జిమం గవర్నెన్స్ అన్న కేంద్రం నినాదం మారింది. మ్యాగ్జిమం టాక్సేషన్.. మినిమం రిలీఫ్‌గా కేంద్ర విధానం తయారైంది" అని విమర్శించారు.

"పెట్రో రేట్లను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక దోపిడికి పాల్పడుతోంది. సెస్సులతో మౌలిక సదుపాయాలను కల్పించకుండా సొంత రాజకీయ అజెండా ప్రచారాల కోసం వినియోగిస్తున్నారు. పన్నుల్లో రావాల్సిన న్యాయమైన వాటాను రాష్ట్రాలకు ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతికి గణనీయంగా సహకరిస్తున్న తెలంగాణ వంటి రాష్ట్రాలు నిధుల కొరతతో అల్లాడుతున్నాయి. అక్రమంగా వసూలు చేస్తున్న సెస్సులతో సమకూరుతున్న ఆదాయంతో రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయిస్తోంది. దేశ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని కేంద్రం నిలబెట్టుకోవాల్సిన సమయం వచ్చింది. ఆకట్టుకునే నినాదాల వెనుక దాక్కోవడం మానేసి.. అసలైన పని చేయాలి" అని అన్నారు.

## చైనాలో భారత వ్యతిరేక వ్యాఖ్యలు.. యూనస్‌కు షాకిచ్చిన కేంద్రం



మొదటిపేజీ తరువాయి

షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోయిన దగ్గరి నుంచి భారత్-బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు ఒత్తిడికి గురవుతున్నాయి. ఇటీవల చైనా పర్యటనలో బంగ్లా తాత్కాలిక సారథి మహమ్మద్ యూనస్ చేసిన వ్యాఖ్యల వేళ కేంద్రం తీవ్రంగా స్పందించింది. ఆ దేశానికి ఉన్న ట్రాన్స్ షిప్‌మెంట్ సౌకర్యాన్ని రద్దుచేసింది.కొన్నిరోజుల క్రితం చైనా పర్యటనకు వెళ్లిన యూనస్ .. భారత్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు మననేతల ఆగ్రహానికి కారణమయ్యాయి. "భారత్‌లోని ఈశాన్య రాష్ట్రాలు పూర్తిగా భూపరివేష్టితమైవున్నందున బంగాళాఖాతానికి మేమే సంరక్షకులం. ఇదొక పెద్ద ప్రయోజనాలకు అవకాశం కల్పిస్తోంది. అందుకే మా దేశంలో పెట్టుబడులు పెట్టండి" అని యూనస్ చైనాను ఆహ్వానించిన సంగతి తెలిసిందే.ఈ నేపథ్యంలో బంగ్లా ఎగుమతుల నిమిత్తం 2020లో ఇచ్చిన ట్రాన్స్‌షిప్‌మెంట్ సదుపాయాన్ని రద్దు చేస్తూ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ ఉత్తర్వులు ఇచ్చింది. "జూన్ 29, 2020 తేదీన ఇచ్చిన సర్క్యులర్‌ను తక్షణమే రద్దు చేయాలని నిర్ణయించడమైనది. అయితే భారత్‌లోకి ఇప్పటికే ప్రవేశించిన కార్గో రవాణాకు అనుమతి ఉంది" అని పేర్కొంది. 2020 ఉత్తర్వుల ప్రకారం.. బంగ్లాదేశ్‌కు చెందిన ఎగుమతులు భారత్ మీదుగా (భూ, జల, వాయు మార్గాల్లో) నేపాల్, భూటాన్, మయన్మార్ వెళ్లడానికి అనుమతి ఉంది. ఇప్పుడు దీనిని రద్దు చేయడం వల్ల భారత్‌కు ప్రయోజనం చేకూరనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. టెక్స్‌టైల్, పాదరక్షలు, రత్నాలు, ఆభరణాల ఎగుమతిదారులకు ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నారు.ఇక యూనస్ వ్యాఖ్యలకు జై శంకర్ కౌంటర్ ఇచ్చిన సంగతి తెలిసిందే. బంగాళాఖాతంలో భారత్‌కు పొడవైన తీర రేఖ ఉందని గుర్తుచేశారు. తర్వాత ప్రధాని మోదీ-యూనస్ భేటీ కూడా జరిగింది. అక్రమ వలసలు, మైనార్టీలపై దాడులు, హసీనా అప్పగింత అంశాలు వారిద్దరి మధ్య చర్చకు వచ్చాయి.

# లైన్ మెన్ల క్షేమమే ప్రజా క్షేమం

# విద్యుత్ సిబ్బందికి శిక్షణా తరగతులు

ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి

- లైన్ క్లియరెన్స్ - యాప్ పై అవగాహనా సదస్సు

క్షేత్ర స్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న విద్యుత్ సిబ్బంది విద్యుత్ ప్రమాదాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని లైన్ లలో పనిచేస్తున్నపుడు అన్ని ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకొని తమ ప్రాణాలను రక్షించుకోవాలని శిక్షణా తరగతుల సందర్భంగా మెట్ పల్లి డీఈ శ్రీ గంగారాం పేర్కొన్నారు.ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి నూతనంగా ఆవిష్కరించిన ఎల్.సీ- యాప్ ( లైన్ క్లియరెన్స్- అప్లికేషన్) పై డివిజన్ స్థాయి అవగాహనా సదస్సు మెట్ పల్లి లో నిర్వహించి సిబ్బందికి ఎల్సీడీ ప్రొజెక్టర్ ద్వారా శిక్షణ నిచ్చారు.




గతంలో ఒక ఫీడర్ పై పని చేయాలంటే సంబంధిత సబ్ స్టేషన్ ఆపరేటర్ ను ఫోన్ లో సంప్రదించి క్షేత్ర స్థాయి సిబ్బంది లైన్ క్లియరెన్స్ తీసుకునేవారు.

కొన్ని సందర్భాల్లో ఒక ఫీడర్ కు బదులు మరో ఫీడర్ బందు చేయడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరిగి సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు.

వీటన్నిటినీ అధిగమించడానికి ఎల్సీ యాప్ ద్వారా సంబంధిత సిబ్బంది రిక్వెస్ట్ పెడితే ఆ ఫీడర్ పై



చేయబోయే పని ఏమిటి, ఎంత సమయం బందు చేయాలి, ఆ ప్రదేశం ఫోటో అప్ లోడ్ చేస్తే, ఆ ఫీడర్ మొదలయ్యే సబ్ స్టేషన్ ఆపరేటర్ బ్రేకర్ ట్రిప్ చేసి, ఐసోలేటర్ తెరిచిన ఫోటో అప్ లోడ్ చేస్తే పనికి ఉపక్రమించాల్సి ఉండేది.

మరియు ఆ ఫీడర్ కింద మరేదైనా ఫీడర్ అడ్డంగా వెళ్తే ఆ రెండవ ఫీడర్ ను కూడా బందు చేస్తారు.

మరియు ఆ ఫీడర్ పోయే మార్గంలో లైన్ ల మధ్య సరియైన నిడివి లేని దుర్బలమైన స్థానాలు కూడా పరిగణలోకి తీసుకుంటారు.

ముఖ్యంగా ఈ పని ఆ సెక్షన్ లో పని చేసే సిబ్బంది అందరూ భాగస్వాములై, జట్టు స్ఫూర్తితో బాధ్యతగా పని చేస్తారు.

లైన్ క్లియరెన్స్ గంట కంటే ఎక్కువ సమయం కోరితే ఏఈ అనుమతి తీసుకోవాలి.

ఈ యాప్ సమర్థ నిర్వహణకు అన్ని సబ్ స్టేషన్ లకు ఆండ్రాయిడ్ ఫోన్ లు సరఫరా చేస్తామని డీఈ గంగారాం తెలిపారు.

ఇలా ప్రతీ విపత్తును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే లైన్ బందు చేయబడుతుంది.

టికి మాటికి, ఎవరు పడితే వారు ఫీడర్ లు బందు చేయరాదు.

తద్వారా విద్యుత్ అంతరాయాలు తగ్గుతాయి. ఇక నుండి ఏ ఒక్కరి ప్రాణం పోకూడదని, అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే లైన్ ల నిర్వహణ పనులు చేయాలని, ప్రమాదాలను సున్నా స్థాయికి తీసుకు రావడమే విద్యుత్ సంస్థ లక్ష్యమని డీఈ గంగారాం అన్నారు.

**- విద్యుత్ సిబ్బంది క్షమంగా ఉంటేనే సరైన విద్యుత్ సరఫరా జరుగుతుంది. ప్రతి అవసరానికి కరెంట్ అవసరమున్న ఈ రోజుల్లో నాణ్యమైన,నిరంతరాయమైన విద్యుత్ సరఫరా అత్యంత అవసరం**

విద్యుత్ లైన్ మెన్ లు ప్రాణాలతో ఉంటేనే ఇది సాధ్యం. కాబట్టి ఈ యాప్ తో ప్రమాదాల నివారణ చేసుకోవడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసామని డీఈ అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏడీఈ లు మనోహర్, హరీష్, అంజన్ రావ్, రఘుపతి, ఏఈ లు, సబ్ ఇంజనీర్లు, క్షేత్ర స్థాయి సిబ్బంది సుమారు 200 మంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన ఎం.టి.ఏ.ఆర్ కార్మికులు



కరుణాకర్ మల్లిగారి,కరపత్రం ప్రతినిధి




బాలానగర్, టెక్నో క్రాట్స్ ఇండస్ట్రియల్ ఎస్టేట్ లోని ఎం.టీ.ఏ.ఆర్ కంపెనీ యూనియన్ కార్మికులకు ఎల్లవేలలా అందుబాటులో ఉంటానని మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు.మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎం.టీ.ఏ.ఆర్ కంపెనీ యూనియన్ నాయకుల సమావేశం బుధవారం జరిగింది.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఎం.టీ.ఏ.ఆర్ కంపెనీ కార్మికులకు అందుబాటులో ఉంటానన్నారు. త్వరలోనే కార్మికులకు మంచి అగ్రిమెంట్ తో మంచి శుభవార్త చెప్తానన్నారు.

## భారత దేశ ప్రజలకు భారత రాజ్యాంగమే రక్ష

కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి మేడ్చల్

**మేడ్చల్ లో వజ్రేష్ యాదవ్ నాయకత్వంలో ప్రదర్శన**

ఏఐసీసీ, టీపీసీసీ ఆదేశాల మేరకు మేడ్చల్ నియోజకవర్గంలోని మూడు చింతలపల్లి మున్సిపల్ పరిధి కేశవరంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ ఆధ్వర్యంలో బుధవారం జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, పలువురు కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.

**- ఇదిలా ఉంటే**

మహాత్మా గాంధీతో బాబాసాహెబ్ అంబేద్కర్ చాలా విషయాల్లో వ్యతిరేకంగా ఉండేవాడు.అంబేద్కర్ అభిప్రాయాల్ని అప్పుడు మహాత్మా గాంధీ తీవ్రంగా వ్యతిరేకించాడు.

1932 నాటి పూనా ఒప్పందం మహాత్మా గాంధీ మరియు బిఆర్ అంబేద్కర్ మధ్య తీవ్ర వివాదాలకు,విభేదాలకు దారితీసింది.అంబేద్కర్ పట్టుదలతో కుదిరిన ఒప్పందం వల్ల ఇప్పుడు షెడ్యూల్డ్ కులాలు అని పిలువబడే అణగారిన ఎస్సీ వర్గాల రాజకీయ అధికార ప్రాతినిధ్యం పెరిగింది. పూనా ఒప్పందం లో గాంధీ తరపున మదన్ మోహన్




మాలవ్య మరియు అణగారిన తరగతుల తరపున డాక్టర్ భీమ్‌రావ్ రాంజీ అంబేద్కర్ సహా 23 మంది సంతకం చేశారు.

అణగారిన వర్గాలకు ప్రత్యేక నియోజకవర్గాలు కావాలని అంబేద్కర్ డిమాండ్ చేయడం, ఈ ప్రతిపాదనను గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారు.

అలాంటి విభజన హిందూ సమాజంలో విభజనలను శాశ్వతం చేస్తుందనే నమ్మకం నుండి గాంధీ ప్రతిఘటన ఉద్భవించింది.బ్రిటిషర్లు ప్రవేశపెట్టిన కమ్యూనల్ అవార్డులకు అంబేద్కర్ అనుకూలంగా ఉన్నప్పటికీ,అణగారిన వర్గాల ప్రాతినిధ్యానికి గాంధీ తో తీవ్ర పోరాటం చేశాడు.

మహాత్మా గాంధీ ఆ ఒప్పంద సమయంలో పూనాలోని యెర్వాడ సెంట్రల్ జైలులో 1932 సెప్టెంబర్ 24న సాయంత్రం 5 గంటలకు పూనా ఒప్పందంపై సంతకాలు జరిగాయి.

పూనా ఒప్పందంపై సంతకం చేసిన వారిలో గాంధీ సంతకం చేయలేదు. తప్పని పరిస్థితిలో మహాత్మా గాంధీ తరపున అతని కుమారుడు దేవదాస్ గాంధీ ఆ ఒప్పందంపై సంతకం చేశాడు.

అంబేద్కర్ ను అన్ని సందర్భాల్లో వ్యతిరేకిస్తూ వచ్చిన మహాత్మా గాంధీ పట్ల అంబేద్కర్ ఎప్పుడూ అసంతృప్తితో భాధతో ఉండేవాడు.

అంబేద్కర్ వాదులు,దళితులు,అణగారిన వర్గాల వారందరూ మహాత్మా గాంధీని వ్యతిరేకిస్తూ దేశంలో ఎన్నో ప్రదర్శనలు, సమావేశాలు నిర్వహించి అంబేద్కర్ వాదాన్ని నిలబెడుతూ వచ్చారు.

ఇప్పుడున్న అంబేద్కర్ వాదులు కొందరికి ఈ విషయం మరచిపోయి ఉంటారని కాంగ్రెస్ ఇప్పుడు జై బాపు జై భీం అంటూ కొత్త నినాదంతో దళితుల ఆదరణ కొరకు రాజకీయ ఆట మొదలు పెట్టిందని ఈ కాంగ్రెస్ కార్యక్రమం పట్ల పెదవి విరుస్తున్నారు.

జై భీం జై మీం అంటూ ముస్లింలు, జై లాల్ జై నీల్ అంటూ కమ్యూనిస్టులు ఇస్తున్న నినాదాల్లో ఇప్పుడు జై బాపు జై భీం చేరింది.

అంబేద్కర్ ను రాజకీయ ఆట బొమ్మ గా మార్చనీయమనే దళిత అణగారిన వర్గాల వాదం కూడా బలంగా మొదలైంది.

కాంగ్రెస్ చేపట్టిన జై బాపు జై భీం కార్యక్రమం ఏ మేరకు ఫలిస్తుంది అనేది ఇక పైన చూడాలని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయంగా వినిపిస్తున్నది.

## వేసవి కాలంలో జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ వద్దు

**గజెల్లి రాజేంద్ర ప్రసాద్,కోరుట్ల**



వేసవి కాలం మొదలైపోయింది. ఇప్పటికే ఎండలు అధికంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే వేసవి కాలంలో శరీరం డీహైడ్రేట్ కాకుండా ఉండాలంటే ఈ ఆహారాలకు దూరంగా ఉండాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వేసవి కాలంలో ుటన్ తినడం వల్ల జీర్ణ వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతుంది. దీంతో శరీర ఉష్ణోగ్రత పెరుగుతుంది. అలాగే పిజ్జాలు, బర్గర్లు, బజ్జీలు, ఆయిల్‌లో వేంచిన ఆహారం శరీరాన్ని వేడెక్కిస్తాయి. కాబట్టి ఇలాంటి ఆహారానికి దూరంగా ఉండటం మంచిది.

- శ్రీమతి ఉషాశ్రీ సమాచార సౌజన్యం

## దబిల్ పూర్ రైల్వే గేటును ఢీకొన్న లారీ తృటిలో తప్పించుకున్న గేట్ మన్



కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి

మేడ్చల్ మండలం పరిధిలోని దబిల్ పూర్ గ్రామంలో రైల్వే గేట్ ని మంగళవారం రాత్రి 9 గంటలకు వేగంగా వచ్చి లారీ ఢీకొనడంతో గేటు పైపు విరిగి విద్యుత్ తీగల మీద పడడంతో గేట్ లో విధులు నిర్వహిస్తున్న గేట్ మెన్ తృటిలో ప్రాణాలతో తప్పించుకున్నారు.

**రైల్వే సిబ్బంది పోలీసులకు సమాచారాన్ని అందజేశారు.**

దాదాపు గంటన్నర పాటు రైళ్లకు, వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్, రైల్వే



సిబ్బంది, పైపును తొలగించి మరమ్మతులు నిర్వహించి రైలు ప్రయాణాలకు ఆటంకాలు తొలగించారు..

## మేడ్చల్ నుండి సికింద్రాబాద్ కు డైలీ బస్



కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి

మేడ్చల్ ఆర్టీసీ డిపో నుండి కెఎల్ఆర్ వెంచర్, జయశంకర్ చౌరస్తా మీదుగా సికింద్రాబాద్ కు నూతన బస్ సౌకర్యాలను మేడ్చల్ డిపో అసిస్టేట్ మేనేజర్ రామారావు బుధవారం ప్రారంభించారు. ప్రతి రోజు ఉదయం 8:40, 9:10 గంటలకు కెఎల్ఆర్ వెంచర్, జయశంకర్ చౌరస్తా మీదుగా సికింద్రాబాద్ కు రెండు బస్సులు బయలు దేరుతాయని డిపో అసిస్టెంట్ మేనేజర్ రమారావు తెలిపారు.

## సాగునీటి కోసం రోడ్డు ఎక్కిన శంకరపట్నం రైతులు..

**- పంటలు ఎండిపోతాయి... 20 వరకు నీటిని విడుదల చేయాలి...**
**- జిల్లా మంత్రి ,ఎమ్మెల్యే చొరవ తీసుకోవాలి...**

**కరపత్రం ,శంకరపట్నం ఏప్రిల్ 9**

వేసిన పంటలు సాగునీరు లేక ఎండిపోయే ప్రమాదం ఉందని, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కంపల్లి సత్యనారాయణ స్పందించి నీటిని విడుదల చేసే ఆదుకోవాలని రైతులకు కోరారు. బుధవారం కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం రైతులు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ప్రభుత్వము ఎస్సారెస్పీ నీటిని ఏప్రిల్ 20 వరకు





విడుదల చేసి వేసిన పంటలు చేతికందే విధంగా రైతులను ఆదుకోవాలని, నీటి విడుదల కోసం జిల్లాకు చెందిన రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి, నీటి విడుదల కోసం ప్రతి ఒక్క చొరవ తీసుకొని నీటిని విడుదల చేయించి రైతులను ఆదుకోవాలని కోరారు. చివరి తడి అందక అప్పులు చేసి భూమిని నమ్ముకుని, వేసిన పంటలు ఎండి రైతులకు తీవ్రనష్టం జరుగుతుందని దీంతో, రైతులు చేసే అప్పు తీర్చేది ఎలా అని మనస్థాపానికి గురవుతున్నట్లు పేర్కొన్నారు. పాలకొల్లు అధికారులు స్పందించి రైతులను నాదుకోవాలని కోరారు. లేకుంటే ఆందోళనకు దృతం చేస్తామని హెచ్చరించారు. సమాచారం తెలుసుకున్న కేశవపట్నం ఎస్ఐ సుధాకర్ సిబ్బందితో ధర్నా స్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి తగినయం చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేశవపట్నం ,కరీంపేట, వివిధ గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదంలో గాయపడిన కాంట్రాక్ట్ కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాలి...

**- సింగరేణి అధికారులకు సిఅండ్ ఎండి ఆదేశం:**

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిధి**

విది నిర్వాహణలో గాయపడిన కాంట్రాక్ట్ కార్మికులకు వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించొద్దని, టెక్నికల్ కారణాలతో వైద్యం నిరాకరించవద్దని ,వారికి రిఫరల్ తో సహా మెరుగైన వైద్యం అందించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని, అందుకు తగిన చర్యలు తీసుకోవాలని, సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ క్రింది స్థాయి అధికారులను ఆదేశించినట్లు సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (ఎస్సికెఎస్- సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. మధు ఒక ప్రకటనలో



తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సోమవారం రామగుండం 3 ఏరియాలో ఒసిపి 1 వర్క్ షాప్ లో విదిర్వహణలో బాగంగా కాంట్రాక్టు కార్మికుడు ఎ.సంపత్ షావల్ వద్ద పని చేస్తుండాగా ప్రమాదం జరిగిన ఇనుప ముఖ్క కడుపులోకి వెళ్లి గాయల పాలయ్యాడనీ, ఈ కాంట్రాక్టు కార్మికుడికి వైద్యం అందించడంలో గోదావరి ఖని ఏరియా హాస్పిటల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించారనీ ,కంట్రాక్టు కార్మికుడికి ఆపరేషన్ అవసరమని, ఆపరేషన్ కు అవసరమైన పరికరాలు హస్పిటల్లో లేవని ,మెరుగైన వైద్యం కోసం వేరే హాస్పటల్ కు రిఫరల్ చేయడానికి కంపెనీ నిభందనలు అంగీకరించును, కాంట్రాక్టరే చూసుకోవాలని వదిలేసారనీ ,కనీసం సింగరేణి అంబలేన్స్ ఇవ్వడానికి కూడా ఏరియా హాస్పటల్ అధికారులు నిరాకరించారనీ ,దీనితో వేరే ఎక్కడో ఉన్న కాంట్రాక్టర్ వచ్చి ప్రైవేట్ అంబులెన్స్ మాట్లాడుకుని కరీంనగర్ తీసుకెళ్లి సొంత ఖర్చులతో సర్జరీ చేయించాడనీ వారు తెలిపారు.మంగళవారం రాత్రి ఈ అంశాన్ని సింగరేణి కాంటాక్ట్ కార్మికుల సంఘం (ఎస్సికెఎస్- సిఐటియు ) ప్రధాన కార్యదర్శి బి.మధు కనీస వేతనాల బోర్డ్ చైర్మన్ జనక్ ప్రసాద్, ఎమ్మెల్సీ కోదండరాం ల సమక్షంలో సింగరేణి సి అండ్ ఎండి ఎన్. బలరాం దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన సి అండ్ ఎండి విధి నిర్వహణలో గాయపడిన కాంట్రాక్టు కార్మికుడికి వైద్యం అందించడంలో నిర్లక్ష్యం వహించడం సరికాదని, అతనికి మెరుగైన వైద్య అందించాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని అన్నారు. వెంటనే ఆర్జీత్రీ జి.యం తో ఫోన్లో మాట్లాడారు. ఆ కాంట్రాక్ట్ కార్మికుడికి మెరుగైన వైద్యం అందించాలని భవిష్యత్తులో కూడా విధి నిర్వహణలో గాయపడిన కాంట్రాక్టు కార్మికులకు ఎటువంటి షరతులు లేకుండా మెరుగైన వైద్యాన్ని అందించాలని దానికోసం రాజి పడొద్దని ఆదేశించారు.విధి నిర్వహణలో గాయపడినప్పుడు అదికారి, పర్మినెంట్ , కాంట్రాక్టు ,అంటూ వివక్షత చూపకుండా వైద్యం అందించాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యంపై ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో కొన్నిచోట్ల కొంతమంది అధికారులు కాంట్రాక్టు కార్మికులకు వైద్యం అందించడంలో టెక్నికల్ కారణాలను చూపిస్తూ బయటి హాస్పిటల్స్ కి రిఫర్ చేయకుండా కాంట్రాక్టర్లపై నేట్టేసి చేతులు దులుపుకుంటున్నారని, ఇది సరైనది కాదని ,సింగరేణి కాంట్రాక్ కార్మికుల సంఘం ( ఎస్ సి కె ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.మధు అన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సింగరేణికి ఆయన విజ్ఞప్తి చేశారు. సమస్యను తన దృష్టికి తీసుకెళ్లిన వెంటనే స్పందించి మెరుగైన వైద్యం కోసం అధికారులతో మాట్లాడి వారిని ఆదేశించిన సి అండ్ ఎండి ఎన్ బలరాం నాయక్ కి సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం. (ఎస్సికెఎస్- సిఐటియు) దన్యవాదాలు తెలియజేసింది.

## అన్నదాన ట్రస్టుకు 25 కిలోల బియ్యం అందజేత

**కరపత్రం ప్రతినిధి వేములవాడ ఏప్రిల్ 9**

అనుపురం వాస్తవ్యులు కీ.శే. కంది శంకరయ్య జ్ఞాపకార్థం వీరి కుమారులు మహేష్, అజయ్, విజయ్ పేదల, అన్నార్తుల అన్నదాన కార్యక్రమానికి 25 కిలోల బియ్యం అందించారని పేదలకు, అన్నార్తులకు అన్నదానానికి సహకారం అందించినందుకు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ తరపున ట్రస్ట్ నిర్వాహకులు మధు మహేష్ కృతజ్ఞతలు తెలియజేశారు.



## ఏసీపీ ని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ చైర్మెన్ ఇంగిలే రామారావు....

**కరపత్రం ప్రతినిధి హుజురాబాద్ ఏప్రిల్ 9**

హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి ని బుధవారం హుజరాబాద్ లోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపిన ఇల్లంతకుంట ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ అపర భద్రాద్రిగా పేరు పొందిన ఇల్లందకుంట లోని సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చొరవ తీసుకొని పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసిన శ్రీనివాస్ జీ ని మర్యాద పూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి కృతజ్ఞతలు తెలుపడం జరిగిందని రామారావు పేర్కొన్నారు. బ్రహ్మోత్సవాల ఏర్పాటు కోసం అహర్నిశలు కష్టపడ్డ పోలీసులకు తమ పాలకవర్గం నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపానని బ్రహ్మోత్సవాల విజయవంతం కావడానికి పోలీస్ శాఖ అందించిన సహకారం మరువలేనిదని రామారావు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట ఆలయ ధర్మకర్తలు గోడిషాల పరమేష్ గోలి కిరణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండి సలీం తదితరులు పాల్గొన్నారు.



## ట్యాంకుల నిర్మానం కోసం అనువైన స్థలాలను పరిశీలించిన అధికారులు



**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిది**

సింగరేణి చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ (ఐఆర్ఎస్) సింగరేణి నీటిబిందువు - జల సింధువు విశిష్ట కార్యక్రమం సింగరేణి వ్యాప్తంగా 50 మినీ చెరువుల ఏర్పాటు, అభివృద్ధిభూగర్భ జలాల పెంపుదలకు ప్రత్యేక ప్రణాళిక నీటి కుంటలుగా మూత పడిన ఓ.సి. సంపులు ఓవర్ బర్డెన్ గుట్టల మధ్య నీటి తటాకాలు ఏర్పాటు, సహజ చెరువులు, కుంటల్లో నీటి నిల్వకు చర్యలు జీవావరణ వృద్ధికి, జలచరాలు, పశుపక్ష్యాదుల పెరుగుదలకు చేపట్టటం జరిగింది. ఇందులో భాగంగా బుధవారం అర్జీ .1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ ఆదేశాల మేరకు మూతపడిన మేడిపల్లి ఉపరితల గని పరిసర ప్రాంతాలలో సుమారు 6.26 హెక్టార్ల విస్తీర్ణంలో 7 ట్యాంకుల నిర్మానం కోసం అనువైన స్థలాలను అధికారుల బృందంతో కలిసి పరిశిలించటం జరిగింది. త్వరలో గుర్తించబడ్డ ప్రదేశాలలో వాటర్ ట్యాంక్ లను ఏర్పాటు చేస్తారు. ఈ కార్యక్రమంలో యస్ఓటు జిఎం గోపాల్ సింగ్, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఎస్.సి సివిల్, వర వరప్రసాద్, ఏరియా సెక్యురిటి అధికారి వీరా రెడ్డి, మేనేజర్ మల్లిఖార్జున్ యాదవ్ పాల్గొన్నారు.

## ఇమ్రాన్ ఆధ్వర్యంలో ఘనంగా ఎన్ ఎస్ యూ ఐ 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు







**కరపత్రం ప్రతినిధి జమ్మికుంట ఏప్రిల్ 9**

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో స్థానిక గాంధీ చౌరస్తా లో ఎన్ ఎస్ యూ ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్ ఎస్ యూ ఐ కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్ ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా , మాజీ ఎన్ ఎస్ యూ ఐ సీనియర్ నాయకులు సాయిని రవి విచ్చేసి ఎన్ ఎస్ యూ ఐ జెండా ఆవిష్కరించారు.. అనంతరం ఇమ్రాన్ గారు దివంగత ప్రధాని, ఉక్కు మహిళ, ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు... ఆనాడు ఇందిరా గాంధీ 1971 ఏప్రిల్ 9న విద్యార్థుల హక్కుల కోసం స్థాపించిన ఎన్ ఎస్ యూ ఐ విద్యార్థి సంఘం నేటికీ 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు..ఎన్ ఎస్ యూ ఐ స్థాపించిన అప్పటి నుండి ఇప్పటి వరకు అను నిత్యం విద్యార్థుల పక్షాన, నిరుద్యోగుల పక్షాన పోరాడుతు ఉందని పేపర్ లీక్ విషయంలో, ఫీజు రియంబర్స్ మెంట్ విషయంలో, యూనివర్సిటీ సమస్యల పై, కళాశాలలు సమస్యల పై, స్కూల్ సమస్యల పై ఎల్ల వేళల పోరాడుతు ఉందని తెలిపారు...ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ ఐ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ ఇమ్రాన్, కాంగ్రెస్ నాయకులు సాయిని రవి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పరుషురామ్ , యువజన కాంగ్రెస్ నాయకులు పర్లపల్లి నాగరాజు, శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్, రాకేష్,ఎన్ ఎస్ యూ ఐ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మత్ ,వెంకటేష్, సాయి చరణ్, శ్రీను, అలీ షరీఫ్,శ్రీనాథ్,విష్ణు, రితీష్ , వెంకటేష్ ,బాబు, శ్రీ హరీ , హరీష్, భారత్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు...

## రామగుండం ఏరియా -1లో క్వార్టర్ కౌన్సిలింగ్

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిది**



రామగుండం ఏరియా-1లో విధులు నిర్వహిస్తున్న మంత్లి గ్రేడ్ ఉద్యోగులు లోవర్, హైయర్ టైప్ క్వార్టర్ కౌన్సిలింగ్ ఆర్.సి.ఓ.ఏ క్లబ్ లో క్వార్టర్ కౌన్సిలింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అర్జి 1 యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్ హాజరయి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ క్వార్టర్ కౌన్సిలింగ్ లో సి,ఎం.సి, ఎస్.సి, బిసిహేచ్, డి, టి-2, ఎంబి, ఎస్టీ-2 టైప్ క్వార్టర్ లకు కౌన్సిలింగ్ నిర్వహించారు. క్వార్టర్లను అర్హత, గ్రేడ్, పదవిని బట్టి క్వార్టర్ లను కేటాయించారు. క్వార్టర్ కౌన్సిలింగ్ ను పూర్తి పారదర్శకంగా అధికారుల సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోషం, సీనియర్ పర్సనల్ అధికారి శ్రావణ్ కుమార్, హనుమంత రావు, పిఒ.ఎ దేవా చారి, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## కంటి ఆపరేషన్ కు 45 మంది తరలింపు

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిది**



ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మార్చ్ 25వ తేది న నిర్వహించిన ఉచిత కంటి శిబిరంలో ఎవరికైతే ఆపరేషన్ అవసరమో వారిని హైదరాబాద్ లో నాన్నక్రాంగూడలోని సంకర కంటి హాస్పిటల్ కీ 45 మందిని తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ నాయకులు లంక సురేష్ మాట్లాడుతూ ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పరికిపాండ్ల నరహరి పేద ప్రజలకు సేవ చేయాలనీ చెప్పారు. అదే ఆలయ ఫౌండేషన్ లక్ష్యం అని,వారు ఇచ్చిన స్ఫూర్తితో 11వ డివిజన్ లో ఉచిత కంటి శిబిరం మార్చ్ 25 న నిర్వహించి, కంటి ఆపరేషన్ కోసం బుధవారం హైదరాబాద్ కు తీసుకెళ్లడం జరిగుతుందని తెలిపారు. అంతే కాకుండా రానున్న రోజుల్లో 11వ డివిజన్ లో ఇంకా అనేక కార్యక్రమాలు చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈఓ తిట్ల రమేష్ బాబు, కీర్తి నాగార్జున, ఎల్.నరేష్ సుకుమార్, వెంకటేష్, కిరణ్, సదానందం, రాజకుమార్, పేషెంట్లు రూపమ్మ, లక్ష్మి,మొండయ్య, గడ్డం లక్ష్మి, ఇంకా అనేకమంది పేషెంట్లు, ఆలయ ఫౌండేషన్ ఫీల్డ్ ఆఫీసర్ అనిల్, బస్తీ వాసులు, పెద్దలు పాల్గొన్నారు.

## సిరి కేక్స్ అండ్ మోర్ దుకాణ నిర్వాహకుడికి జరిమానా

**కొమురయ్య నాగం,కరపత్రం ప్రతినిది**

గడువు తేదీ దాటిన ముడి పదార్థాలతో అపరిశుభ్ర వంటశాలలో కేకులు, స్వీట్లు తయారు చేస్తూ నిషేధిత సింగిల్ యూజ్ ప్లాస్టిక్ సంచులలో విక్రయిస్తున్న గోదావరిఖని లక్ష్మీనగర్ లోని సిరి కేక్స్ అండ్ మోర్ దుకాణ నిర్వాహకుడికి రామగుండం నగర పాలక సంస్థ ఇరవై వేల రూపాయల జరిమానా విధించింది. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ఎసి) అరుణ శ్రీ ఆదేశాల మేరకు బుధవారం నగర పాలక సంస్థ ప్రజారోగ్య విభాగం హెల్త్ అసిస్టెంట్ కిరణ్ ఆద్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా ఏనాడో కాలం చెల్లిన రసాయనాలు, ఇతర పదార్థాలతో కేకులు, స్వీట్లు తయారు చేస్తున్నట్లు గుర్తించి జరిమానా విధించారు. చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఎన్విరాన్మెంటల్



ఇంజనీర్ మధుకర్, ఎంఐఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.